నగరవాసులు జర జాగ్రత్త..!

-నగరంలో 19 రకాల ఉల్లంఘనలకు జరిమానాలు
-స్వచ్ఛ హైదరాబాద్ లక్ష్యంగా జిహెచ్ఎంసి జరిమానాల కోసం మొబైల్ యాప్

హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త

చాలా మంది చెత్తను ఇంటి ముందు ఉన్న ఉన్న ఖాళీ ప్రదేశంలో పడేస్తుంటారు. కొంతమంది నాలాల్లో వేస్తే ఎవరూ చూడరని అందులో వేస్తుంటారు. ఇక నుంచి అలా చేశారో మీ జేబు గుల్లే. హైదరాబాద్‌లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు, ప్రజల్లో పరిశుభ్రతపై బాధ్యతను పెంచేందుకు జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. చెత్త వేసేవారి ఫోటోలు తీసి భారీ జరిమానాలు వేసేందుకు సిద్ధమయింది.

19రకాల ఉల్లంఘనలకు జరిమానాలు : హైదరాబాద్

లో మొక్కుబడిగా మారిన జరిమానాల విధానాన్ని ఇకపై పక్కాగా అమలు చేయడంపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి దృష్టిపెట్టారు. ఇకపై ఎక్కడపడితే అక్కడ చెత్తవేస్తే భారీగా జరిమానాలు ఉంటాయని స్పష్టం చేశారు. జరిమానాల విధానం పారదర్శకంగా అమలయ్యేందుకు మొబైల్ యాప్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. తయారీ బాధ్యతలను టీసీఎస్‌కు అప్పగించామని చెప్పారు. అధికారులకు శిక్షణ, యాప్ తయారీ నెల రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. అనంతరం దానిని ఉపయోగించే విధానంపై అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు చెపుతున్నారు.

అధికారులకు మొబైల్ యాప్ శిక్షణ : పారిశుద్ధ్య విభాగానికి సంబంధించిన జరిమానాల విధింపును సహాయ వైద్యాధికారులు, నిర్మాణ వ్యర్థాలపై ఉండే జరిమానాలను టౌన్ ప్లానింగ్ అధికారులు విధించనున్నారు. అందుకోసం 19 రకాల ఉల్లంఘనలను తెలుపుతూ వాటి జరిమానా విలువను అధికారులు లెక్క తేల్చారు. సర్కిళ్ల వారీగా అధికారులకు లాగిన్‌లు ఉంటాయి. జరిమానా విధించేటప్పుడు ఉల్లంఘన ఫొటో తీయాలి. అధికారి పేరు, జరిమానా మొత్తం, ఉల్లంఘనుల పేరు, ఫోన్ నెంబరు, చిరునామాతో డిజిటల్ రసీదు వస్తుంది.

జరిమానాలు ఇలా..

- రోడ్డుపై చెత్త వేయడం, బహిరంగ మూత్ర విసర్జన చేస్తే రూ.100
- గోడలపై రాతలు, కాలువల్లో చెత్త వేస్తే రూ.1000- దుకాణదారులు రోడ్డుపై చెత్త వేస్తే రూ.1000రూ.2,000- ఎవరైనా అనుమతి తీసుకోకుండా గోడలపై పోస్టర్లు వేస్తే రూ.2వేలు- అనుమతిలేని బ్యానర్లు, కటౌట్లపై రూ.5వేలు

-బస్తీలు, కాలనీరోడ్లపై, ఖాళీస్థలాల్లో నిర్మాణ వ్యర్థాల డంపింగ్, తరలింపు రూ.5వేలు

- చెరువులు, రోడ్లు, నాలాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తే రూ.5వేలు
- బహిరంగంగా ప్లాస్టిక్‌ను కాలిస్తే రూ.5వేలు

-నాలాల్లో చెత్త వేస్తే రూ.10వేలు- ప్లాస్టిక్ కవర్లు, సంచుల నిల్వ లేదా విక్రయం చేస్తే మొదటి తప్పుకు రూ.10వేలు, రెండో తప్పునకు రూ.25వేలు, మూడో తప్పునకు దుకాణం మొత్తం మూసివేస్తారు.

-నిర్మాణ వ్యర్థాలను అనుమతి లేని వాహనాలకు ఇచ్చే సంస్థకు రూ.50వేలు

హైదరాబాద్ వార్త

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షలను పురస్కరించుకుని అధికారులు కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. కాగా, ఉదయం 9 నుంచి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో తమకు కేటాయించిన సెంటర్లకు 20 నిమిషాల ముందే విద్యార్థులు చేరుకున్నారు. కేంద్రాల అడ్రస్ తెలియని వారికి పోలీసులు సాయం అందించి పంపించారు. కాగా, తొలి రోజు ఫస్టియర్ పరీక్షకు హైదరాబాద్ జిల్లాలో 90351 మంది విద్యార్థులకు 87,523 హాజరుకాగా, 2828 మంది గైర్హాజరయ్యారు. అలాగే రంగారెడ్డి జిల్లా లో 83,829 మందిలో 81,966 హాజరుకాగా, 1863 ఆబ్సెంట్ అయ్యారు. మేడ్చల్ జిల్లాలో 71,286 మందిలో 69,8 42 హాజరుకాగా, 1444 గైర్హాజరయ్యారు. ఇదిలా ఉండగా, పరీక్ష సమయానికి 10 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇవ్వ డంతో విద్యార్థులు ప్రశాంతం గా హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలున్న మార్గాల్లో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిపి సుధీర్ బాబు

నేరేడ్మెట్ రాచకొండ పోలీస్ కమిషనరేట్ మార్చి 5,ప్రభాతవార్త : సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు, ప్రజల్లో అవగాహన పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. సామాజిక మాధ్యమ ఎకౌంట్ల ద్వారా అవగాహన కల్పించడంతో పాటు పలు వినూత్న కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. బుధవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సైబర్ అవేర్నెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాల మోసాలు మరియు ఇతర సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం కోసం పలు అంశాల మీద రాచకొండ కమిషనరేట్ రూపొందించిన ప్రత్యేక వీడియోలను కమిషనర్ శ్రీ సుధీర్ బాబు విడుదల చేయడం జరిగింది. ఈ వీడియోలను నెలరోజుల పాటు అంశాల వారీగా, మూడు నాలుగు రోజులకు ఒకసారి అన్ని సామాజిక మాధ్యమాలలో మరియు సమాచార ప్రసార మాధ్యమాల్లో విరివిగా ప్రచారం చేసి ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించనున్నారు. అంతేకాకుండా కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో, కాలనీల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పార్ట్ టైం జాబ్స్ అందిస్తామని మోసం చేయడం, సామాన్యులకు డబ్బు ఆశ చూపి వారి వ్యక్తిగత వివరాలతో సిమ్ కార్డులు మరియు బ్యాంక్ అకౌంట్లను తీసుకుని వాటిని సైబర్ నేరాల ద్వారా దోచిన సొమ్ముని దాచడానికి ఉపయోగించడం కోసం వాడే మ్యూల్ అకౌంట్స్, షేర్ మార్కెట్ పెట్టుబడుల కోసం ఉపయోగించే ట్రేడింగ్ సంస్థల యాప్ లను పోలి ఉండే నకిలీ యాప్ లు తయారు చేసి మోసం చేయడం, లోన్ అందించి తర్వాత అధిక వడ్డీల పేరుతో అదనపు చార్జీల పేరుతో వారిని వేధించి సమాజంలో

వారి కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించేలా వారిని బెదిరించి వేధించే లోన్ యాప్ లు, ఆన్లైన్ ద్వారా పాత వస్తువులను అమ్మకానికి పెట్టే సమయంలో అధిక ధరకు కొంటామని అమ్మకందారులకు ఆశ చూపి వారికి ఆన్లైన్ నగదు బదిలీ చేస్తామని చెప్పి మోసపూరిత నకిలీ పేమెంట్ లింకులను మరియు ఓటీపీలను పంపించి వాటి ద్వారా సదరు వ్యక్తుల బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బు మొత్తాన్ని దొంగిలించడం వంటి పలు నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన పెంచడం కోసం ప్రత్యేక ప్రచార వీడియోలను రాచకొండ కమిషనరేట్ ఐటీ సెల్ విభాగం రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి, అదనపు డీసీపీ అడ్మిన్ శివ కుమార్, ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, సీసీఆర్బి ఎసిపి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

- 10 కిలోల గంజాయి స్వాధీనం

అడ్డగుట్ట,మార్చి 5 ప్రభాతవార్త: గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని తుకారాంగేట్ పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి 10 కిలో ల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ఎం.శంకర్ నాయక్ కథనం ప్రకారం ఒడిశా రాష్ట్రం గంజం ప్రాంతానికి చెందిన బభూతి భూషణ్ పాలాయి అలియాస్ రాజు అనే వ్యక్తి హైదరాబాద్‌లో నివాసం ఉంటూ ఒడిశా నుంచి గంజాయిని తీసుకు వచ్చి నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. ఈ నెల 4వ తేదీన సాయంత్రం తుకారాంగేట్ పహాడి హన్‌మాన్ దేవాలయం ఆర్. ఆర్. సీ గ్రౌండ్ సమీపంలో గంజాయిని విక్రయిస్తున్నట్లు ఎసమాచారం అందిం ది. విషయం తెలుసుకున్న హైదరాబాద్ నార్కోటిక్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, తుకారాంగేట్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఆర్.ఆర్.సీ.గ్రౌండ్ వద్ద అతన్ని పట్టుకొని ఆరా తీయగా అతని వద్ద 100 గ్రాములు, 250 గ్రాముల గంజాయి ప్యాకెట్లు దొరికాయి. ఈ గంజాయి ప్యాకెట్లను ఎక్కడి నుంచి తెఽస్తున్నావని పోలీసులు ఆరా తీయగా కోకపేట్‌లోని అద్దెకు ఉంటున్న ఇంట్లో 10.30 గంజాయి, 1 ద్విచక్రవాహనం, 1 సెల్‌ఫోన్, 1,210 నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ మాలోత్ శంకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ.కిరణ్ కుమార్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

తుకారాగేట్‌లో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

గాంధీనగర్‌లో అగిప్రమాదం

అగిప్రమాదం-షార్ట్‌సర్క్యూట్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నేత ముఠానరేశ్ తదితరులు

చిక్కడపల్లి, మార్చి 5 ప్రభాతవార్త: గాంధీనగర్‌లోని ఓ ఇంట్లో బుధవారం షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ వృద్ధురాలికి కాలిన గాయాలు కాగా ఓ యువకుడు స్పల్ప గాయాలు అయ్యాయి. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గాంధీనగర్ లోని ఎల్లయ్య బస్తీలో ఓ ఇంట్లో తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ కావడంతో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. గాంధీనగర్ డివిజన్ ఎల్లయ్య బస్తీలో జబ్బార్ భార్య అమీనా (60)తో కలిసి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. బుధవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో భారీఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఆ సమయంలో అమీనా ఒక్కతే ఇంట్లో ఉండడంతో మంటల సెగ కారణంగా ఆమె తీవ్ర అస్వస్థతకు గురైంది..అదే భవనంలో సమీపంలో అద్దె ఇంట్లో ఉంటున్న రాజు అనే వెంటనే స్పందించి మంటల్లో చిక్కుకున్న వృద్ధురాలిని బయటకు తీసుకువచ్చారు. ఈ క్రమంలో రాజుకు కాళ్ళకు కాలిన గాయాలు అయ్యాయి. వీరిరువురిని గాంధీ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. ఇరువురి ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేదని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న ముషీరాబాద్ ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంటనే ఘటన స్థలాన్ని చేరుకొని. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పూర్వ డివిజన్ అధ్యక్షుడు ముఠా నరేష్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశాల మేరకు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితులకు అండగా ఉంటామని నరేష్ తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు : చార్మినార్ డిఈ శ్రీధర్

చార్మినార్,మార్చి 5 ప్రభాతవార్త : రంజాన్ మాసంతో పాటు వేసవి కాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ పాతనగరంలో అన్ని ఏర్పాట్లు చేశామని టిఎస్‌పిడిసిఎల్ చార్మినార్ డివిజనల్ ఇంజనీరు ఎం.శ్రీధర్ అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా చారిత్రక మక్కామసీదులో 500 కెవి సామర్యం గల మూడు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు,350 కెవి సామర్థ్యం గల రెండు మొబైల్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.చార్మినార్ ఏడిఇ మక్సూద్‌తో పాటు విద్యుత్ సిబ్బంది మక్కామసీదు వద్ద విధులు నిర్వహిస్తారని,విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరిస్తారని ఆయన తెలియజేశారు.వేసవి కాలం ప్రారంభం కావటంతో విద్యుత్ వినియోగం బాగా పెరిగిందని,ప్రజలకు ఇబ్బందులు లేకుండ అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. చార్మినార్ డివిజన్ పరిధిలో ఇంటర్ లింక్‌ంగ్ ఆఫ్ లైన్స్ పనులు 16 ఫీడర్ల పరిధిలో పూర్తి అయ్యాయని,మరో 5 ఫీడర్ల పరిధిలో జరుగుతున్నాయనిఆయన తెలియజేశారు.రంజాన్ మాసంతో పాటు వేసవి కాలంలో చార్మినార్ డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండ 500కెవి సామర్థ్యం గల 19 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు,315 సామర్థ్యం గల 6 ట్రాన్స్ ఫార్మర్లు,160 కెవి సామర్థ్యం గల 31 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయటం జరిగిందని, విద్యుత్‌కు సంబంధించిన సమస్యలపై వినియోగదారులు ఆయా ప్రాంతాల విద్యుత్ అధికారులకు ఫోన్ చేస్తే వెంటనే పరిష్కారం అవుతాయని చార్మినార్ డిఈ ఎం.శ్రీ ధర్ వెల్లడించారు.

నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

హనుమాన్ దేవాలయం నందు స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, మార్చి 5, ప్రభాతవార్త : 125 గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ నందు 22 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత 11 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయం నందు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గాజుల రామారం పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా వారికి ఎమ్మెల్యే శాలువా కప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, హమీద్, మసూద్, ఆతీఫ్, సాయిబాబా, అజయ్, నయీం, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, మహిళా నాయకురాలు మామి, కైసర్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు సొంత వైద్యం..

-మితిమీరిన యాంటీబయాటిక్స్‌తో ముప్పు

హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త

చిన్నారులకు ఇష్టానుసారం యాంటీబయాటిక్స్ వాడడం వల్ల తీవ్ర దుష్పరిణామాలు ఎదురవుతున్నాయి. పిల్లలకు జ్వరం, జలుబు వంటి సమస్యలు వచ్చినా, ఆస్పత్రుల్లో చేర్చి వేరే యాంటీబయాటిక్స్ వాడితే కానీ తగ్గడం లేదు. ఇటీవలి కాలంలో ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో పిల్లల వైద్యుల వద్దకు వచ్చే వారిలో దాదాపు 60 శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదో ఒక యాంటీబయాటిక్ మందులు వేసిన వారే ఉంటున్నారు. సొంత వైద్యం, మెడికల్ షాప్‌లో ఇచ్చిన మందుల్ని పిల్లలకు వేసేస్తున్నారు. మందులతో ఇన్ఫెక్షన్లు తగ్గకపోవడంతో పరిస్థితి తీవ్రమవుతోంది. అలాంటి పిల్లల్ని కొన్నిసార్లు ఆస్పత్రిలో చేర్చుకొని వేరే మందులు ఇస్తే గానీ జబ్బులు తగ్గడం లేదని వైద్యులు చెబుతున్నారు. పిల్లలకు వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్లకు ఎడాపెడా యాంటీబయాటిక్స్ వాడేస్తున్నారు. దీనివల్ల పిల్లల్లో ఏఎంఆర్ పెరుగుతోంది. చిన్నారుల ఎదుగుదలపైనా ప్రభావం పడుతోంది. రెండేళ్ల లోపు పిల్లలకు పదేపదే యాంటీబయాటిక్స్ ఇవ్వడం వల్ల వారు బరువు పెరగడం, ఎముకలు అసాధారణ రీతిలో పెరగడం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన సెప్సిస్ కేసుల్లో కూడా యాంటీబయాటిక్స్ పనిచేయడం లేదని వైద్యులు పేర్కొంటున్నారు. మున్ముందు సాధారణ ఇన్ఫెక్షన్లు కూడా చికిత్సకు లొంగకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. సాధారణ వైరల్ జ్వరాలైతే రోగలక్షణాలను బట్టి చికిత్స చేసి, నయం చేయవచ్చని చెబుతున్నారు. తల్లితండ్రులు మాత్రం తమ పిల్లలకు త్వరగా నయం కావాలన్న ఆత్రుతలో యాంటీబయాటిక్స్‌ను ఉపయోగిస్తున్నారని అంటున్నారు. కొందరైతే యాంటీబయాటిక్స్ మందులు రాయాలంటూ తమపై ఒత్తిడి చేస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. యాంటీబయాటిక్స్ మితిమీరి వినియోగిస్తే పిల్లల్లో న్యుమోనియా, గ్యాస్ట్రిక్ ఇన్ఫెక్షన్లు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. వాతావరణ మార్పులు, కాలుష్యం కారణంగా పిల్లల్లో తరచూ రోగనిరోధక సమస్యలు తలెత్తుతాయంటున్నారు. చాలా మంది పిల్లలు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతుంటారని చెప్పారు. జీర్ణాశయ వ్యాధులు, చెవి, ముక్కు సమస్యలకు కారణమవుతాయని, ఇలాంటి సమయాల్లో సొంత వైద్యం వల్ల ప్రమాదాలను కొని తెచ్చుకున్నట్లేనని హెచ్చరిస్తున్నారు.

యాంటీబయాటిక్స్ మందులను దీర్ఘకాలికంగా వాడితే రోగనిరోధక శక్తి తగ్గితుంది. తరుచూ వినియోగించడం వల్ల ప్రస్తుతమున్న జబ్బులను నయం చేయడం మాట దేవుడెరుగు. లేనిపోని కొత్త రోగాలను కొని తెచ్చుకునే పరిస్థితి ఎదురవుతుందని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ మోతాదులో యాంటీబయాటిక్స్ వాడకం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గిపోయి బ్యాక్టీరియా శక్తిమంతమవుతుందని హెచ్చరిస్తున్నారు. చిన్న చిన్న ఆస్పత్రుల్లో విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ మందులు వాడేస్తున్నారన్నారు. పిల్లలకు ఓవర్ డోస్ అయితే ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. పిల్లలకు డాక్టర్లు రాసిన చీటీ ప్రకారం కూడా కొన్ని, దుకాణాల్లో మందులు ఇవ్వడం లేదని, వారికి తెలిసిన మందుల్ని అంటగడుతున్నారని చెబుతున్నారు.

వైద్యులు సూచించిన మేరకే వాడాలి

:పీడియాట్రిషన్ డాక్టర్ మంచుకొండ రంగయ్య

పిల్లలైనా, పెద్దలైనా ఇష్టానుసారం యాంటీబయాటిక్స్ వాడితే ఇబ్బందులు వస్తాయి. ఏ జబ్బుకైనా డాక్టర్లు చెప్పిన మందులు, అదీ సరైన డోసులోనే వేసుకోవాలి. బ్యాక్టీరియాకు మందులు ఇచ్చినప్పుడు కోర్సు ప్రకారం వాడాలి, జబ్బు తగ్గగాడే మందులు వాడడం మానేస్తున్నారు. పూర్తి కోర్సును వాడకపోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి తయారు కావడం లేదు. రెండు, మూడు. రోజులు దాడి మానేస్తే ఆ తర్వాత మందులు పని చేయవు. పూర్తిగా వైద్యులు సూచించిన మేరకు మందులు వాడాలి. పాత చీటీ ఉంటే అవే మందులు తీసుకుని, పిల్లలకు వేయడం చేస్తున్నారు. డోసు ఎక్కువ. తక్కువ తీసుకుంటున్నారు. ఇలా వినియోగించడం వల్ల ఆ మందులు పనిచేయడం లేదు.తల్లిదండ్రులు పిల్లలకు సొంత వైద్యం చేయడం చాలా ప్రమాదకరం.

వాహన షోరూం నిర్వాహకులంతా విధిగా ఆర్టీఏ నిబంధనలు పాటించాలి

- రవాణా శాఖ విజిలెన్స్ జాయింట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్
- నిబంధనలు ఉల్లంఘిస్తే ఉక్కుపాదం మోపుతామని హెచ్చరిక

నార్సింగి, మార్చి 5 ప్రభాతవార్త : వాహనాలను విక్రయించే షోరూం నిర్వాహకులంతా విధిగా రవాణా శాఖ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ విజిలెన్స్ జాయింట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ కొంతమంది షోరూంల నిర్వాహకులు ఆర్టీఏ నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు సమచారం అందుతుందని, మా తనిఖీలలో నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలినా, ఎవరైనా వాహనదారులు మాకు ఫిర్యాదు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని

రవాణా శాఖ విజిలెన్స్ జాయింట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్

హెచ్చరించారు. షోరూంల నిర్వాహకులు వాహనదారులకు వాహనాలను ఇచ్చే సమయంలో ఆర్టీఏ చార్జీలు, హ్యాండ్లింగ్ చార్జీలు అంటూ అదనపు చార్జీలు వసూలు చేయకూడదని, ఇలా చేస్తే ఆ షోరూం నిర్వాహకులపై ఉక్కుపాదం మోపుతామని, రిజిస్ట్రేషన్ ఆథరైజేషన్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తామని స్పష్టం చేశారు. అలాగే చట్ట ప్రకారంచ కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీవిత కాలపు పన్ను విషయంలో గాని, వాహనదారుడు రెండో వాహనం కొనుగోలు చేసే సమయంలో విధించాల్సిన అదనపు జీవిత కాలపు పన్ను విషయంలో గాని నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై సైతం కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. ఏ షోరూం యజమానులైనా హ్యాండ్లింగ్ చార్జీల పేరుతో ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే, వాహనదారులు వెంటనే ఆధారాలను తీసుకొని జిల్లా రవాణా శాఖ అధికారికి గాని, రవాణా శాఖ కమీషనర్ కార్యాలయంకు గాని వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. వాహనదారులు ఇచ్చే ఫిర్యాదును స్వీకరించి తాము విచారణ జరుపుతామని, నిజమని తేలితే సంబంధిత షోరూం నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెడుతామని రవాణా శాఖ విజిలెన్స్ జాయింట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ హెచ్చరించారు.

కంటోన్మెంట్ సిఈఓతో ఎమ్మెల్యే సమావేశం

సీఈఓతో సమావేశమైన ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 5 ప్రభాతవార్తః కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌తో సమావేశం అయ్యారు. బోర్డు పరిధి లోని పలు అంశాలపై చర్చించారు. బోయిన్ పల్లి లో బోర్డు పరిధి లో ఉన్న స్థలాన్ని గతంలో నేతాజి స్కూల్ కోసం లీజ్‌కు ఇచ్చారు. ప్రస్తుతం విద్యార్థులు లేక ఆ స్కూల్ మూతపడటంతో ఈ స్థలాన్ని వెనక్కి తీసుకొని కమ్యూనిటి హాల్ కోసం కేటాయించాలని, ఎంతో మంది పేదవాళ్లు రకరకాలు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఉపయోగపడుతుందిన ఎమ్మెల్యే అన్నారు. పికెట్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో షెడ్ నిర్మించి మహిళల ట్రైనింగ్ సెంటర్ కోసం కేటాయించాలని ఇందు వల్ల ఎంతో మహిళలకు ఉపయోగపడుతుందని, అలాగే బొల్లారం లోని జనప్రియ అపార్ట్ మెంట్ లో సీవరేజ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలపై సిఇవో మధుకర్ నాయక్ సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డ్ మాజీ వైస్ ప్రసిడెంట్ జంపన ప్రతాప్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సాయన్న జయంతి

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నివేదిత

కంటోన్మెంట్, మార్చి 5 ప్రభాతవార్తః మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జి సాయన్న జయంతిని పురస్కరించుకొని బుధవారం కంటోన్మెంట్ బాలంరాయి, కమాన్, సిల్వర్ కాంపౌండ్ ప్రాంతాల్లో బిఆర్ఎస్ నేత గజ్జల గోపాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన, వికలాంగులకు వీల్ చైర్‌లను దివంగత ఎమ్మెల్యే కూతురు నివేదిత చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దాసరి కర్ణ కుమార్, చిన్న, చోటు, విష్ణు శ్యామ్, మహేష్, యాదమ్మ, శివరాణిలు పాల్గొన్నారు

బుద్వేల్ ప్రాంతంలో పర్యటించిన కార్పొరేటర్

బుద్వేల్ ప్రాంతంలో అధికారులతో కలిసి పర్యాటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 5 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి బుధవారం అధికారులతో కలిసి బుద్వేల్ ప్రాంతంలో పర్యటించారు. రహదారిలో పనులు సకాలంలో చేయకపోవటంతో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా డ్రైనేజీ వ్యవస్థకు మరమ్మతులు చేపట్టాలని,అదే విధంగా రహదారులపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డిసంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారిణి రేణుక, సూపర్ వైజర్ వినయ్,ఏఈ నరసింహమూర్తి,స్థానికులు జోగి రవి,శ్రీ కాంత్ రెడ్డి,ప్రభుదాస్,శ్రీ కాంత్ రెడ్డి,పాండు యాదవ్, ఎ.శంకర్,మాలతి,ప్రసాద్,సిద్దప్ప,రాజు,రఘురెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

సంస్కృతి,సంప్రదాయ విలువలను కాపాడాలి

సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ దర్శన్,బాపు సేవాశ్రమం అధ్యక్షులు సి,అశోక్ కుమార్ యాదవ్

చార్మినార్,మార్చి 5 ప్రభాతవార్త : సమాజంలో విద్యతోనే మంచి గుర్తింపు లభిస్తుందని, బాలికలు మంచి క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జియాగూడ డివిజన్ కార్పొరేటర్ దర్శన్ అన్నారు. దూద్‌బౌలిలోని బాపు సేవాశ్రమం డబ్బై ఏడవ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దర్శన్ మాట్లాడుతూ బాపు సేవాశ్రమంలో నడుస్తున్న విద్యా సంస్థలలో చదువుకున్న ఎంతో మంది ఉన్నత రంగాలలో ఉన్నారని తెలిపారు. బాలికలు బాగా చదువుకుని బాపు సేవాశ్రమంకు,తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. బాపుసేవాశ్రమం అధ్యక్షులు సి.అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత సంవత్సరం పదివ తరగతి పరీక్షలలో కస్తూరిబా బాలికల హైస్కూల్,బాపు పబ్లిక్ హైస్కూల్‌లో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. వరకట్నం లేని వివాహాలు జరగటమే బాపూ సేవాశ్రమం ఉద్దేశ్యమని ఆయన తెలియజేశారు. సమాజంలో సంస్కృతి,సంప్రదాయాల విలువలను నిలబెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని,పాతబస్తీలో బాపు సేవాశ్రమం విద్యా వ్యాప్తి కోసం కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. పూర్వ విద్యార్థులను కార్యక్రమంలో సన్మానించారు. బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలుఎంతగానో ఆకట్టుకున్నాయి.

అసద్‌బాబా నగర్‌లో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

చార్మినార్,మార్చి 5 ప్రభాతవార్త : పాతబస్తీ అసద్‌బాబానగర్‌లో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని బహదూర్‌పుర పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ రఘునందన్ కథనం ప్రకారం..... కిషన్‌బాగ్‌లోని అసద్ బాబానగర్ ప్రాంతానికి చెందిన రహీం ఖాన్ (47) కర్ణాటకలో గంజాయిని కొనుగోలు చేసి గుట్టు చప్పుడు కాకుండ అసద్ బాబానగర్‌లో గంజాయి విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం రహీంఖాన్‌ను అదుపులోకి తీసుకుని 1200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రహీంఖాన్‌పై పోలీసులు కేసు నమోదు చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం అని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి లంబాడితండలో బంజారాల ఆరాధ్యదైవం సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ముగింపు సభ సేవాలాల్ సేన గ్రేటర్ అధ్యక్షుడు కల్యాణానాయక్, దేవేందర్ నాయక్, హోబా నాయక్ ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్యఅతిథిలుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్‌కుమార్ యాదవ్ హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం.అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తగినన్ని నిధులు కేటాయించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చి నిధులు పక్కదారి పట్టకుండా సామాజికవర్గానికి కేటాయించిందన్నారు. ముఠాగోపాల్ మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం లంబాడితండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించి వారి సంక్షేమాభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భుక్యా సంజీవ్‌నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేవలను కొనియాడారు. ఆ మహనీయుడిని స్ఫూర్తిగా ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్, భోజు మహారాజ్, అదనపు డీసీపీ రామ్‌దాస్ తేజావత్, చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజూనాయక్, బిఆర్ఎస్ యువనేత ముఠాజయసింహా, కార్పొరేటర్ రవిచారి, కాంగ్రెస్ నేత నవీన్‌నాయక్, బిఆర్ఎస్ బీసీవిభాగం నేత రాములు యాదవ్, బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శివ శంకర్, ఓయు జేఏసీ నేత నెహ్రూనాయక్, జనసేన విద్యార్థివిభాగం నేత డాక్టర్ సంపత్, బిఆర్ఎస్ నేతలు శంకర్ మూదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

సంతోసేవాలాల్ మహారాజ్ మహారాజ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీలు డాక్టర్ లక్ష్మణ్, అనీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్

తార్నాకలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక

తార్నాక, మార్చి 5 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినో త్సవం, వరల్డ్ ఒబెసిటీ డే వేడుకలను తార్నాక లోని కందర్ డయాబెటిస్ సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను అపోలో హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డా. హరికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను గౌరవించడం మన దేశ సంస్కృతి అన్నారు. మహిళలను గౌరవిస్తున్న ప్రాంతంలో అభివృద్ధి, సంక్షేమం ఉంటుందన్నారు. కేవలం మహిళా దినోత్సవం ఒక రోజు గౌరవించడం కాకుండా నిత్యం మహిళలకు అన్ని రంగాల్లో సముచితమైన గౌరవం దక్కాలన్నారు. అలాగే దేశం ఎదుర్కొంటున్న సమస్యల్లో ఒబెసిటి ఒకటిగా ఉందన్నారు. క్రమబద్ధమైన ఆరోగ్య నియమాలు పాటించడం ద్వారా దీన్ని అధిగమించవచ్చన్నారు. అనంతరం ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు, కందర్ డయాబెటిస్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. దిలీప్ కుమార్ కందర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యనియమాలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళలు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలో రాణించాలన్నారు. మహిళలను గౌరవించాలానే లక్షంతో ఈ కార్యక్రమాన్ని నిర్వ హించామన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సమాజ సేవలందించిన వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కందర్ డయబెటిస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కె. దిలీప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేశ్ గౌడ్, రాము వర్మ, డాక్టర్ కేశవ్, వాసవి, డా అనూష, గ్రీష్మ, మహా భారత పౌండషన్ ప్రతినిధి చైతన్య దాస్, అల్ ఇండియా వరల్డ్ ఆల్ టెంపుల్స్ అధ్యక్షులు ఆర్.కె. జైన్, బిజేపి కంటెస్టడ్ కార్పోరేటర్ లక్ష్మీవెంకటేష్ గౌడ్, డాక్టర్లు అపర్ణ, కేషవి, వాసవి, అనుష, గ్రీస్మా సుష్మ, తో పాట వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వివిధ రంగాల్లో సేలందించిన మహిళలకు జ్ఞాపికను అందజేస్తున్న కందర్ డయాబెటిస్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. దిలీప్ కుమార్ కందర్ తధితరులు

గ్రేటర్ హైదరాబాద్ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంటాం

-బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్

చిక్కడపల్లి, మార్చి 5 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకునితీరుతామని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భారత్ గౌడ్ అన్నారు. ఇటీవలి నూతనంగా ఎన్నికైన సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్‌గౌడ్ బుధవారం గాంధీ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్, సికింద్రబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షుల వి.నవీన్ కుమార్‌తో ప్రత్యేక సమావేశమయ్యారు. డివిజన్‌లో తాజా పరిస్థితులు, పార్టీ పరిస్థితి, చేసిన అభివృద్ధి తదితర అంశాలను భరత్‌గౌడ్ ఆడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మేయర్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం తధ్యం అన్నారు. అలాగే రానున్న కార్పొరేటర్ ఎన్నికలు, ఆతరువాత వచ్చే శాసనసభ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీతో విజయాన్ని చేజిక్కించుకొని, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్తలు కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు రత్న సాయి చంద్, టీ.గోపాల్ శ్రీకాంత్, వి ఎస్‌టి రాజు, పి.నర్సింగ్ రావు, డి.ఎస్.రెడ్డిలు ఉన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- ఎంజిఐటి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి

గండిపేటలోని ఎంజిఐటి కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదానం చేస్తున్న విద్యార్థుల దృశ్యం

నార్సింగి, మార్చి 5 ప్రభాతవార్త : మనం చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను నిలబెడుతుందని ఎంజిఐటి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గండిపేటలోని ఎంజిఐటి కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "రక్తదాన శిబిరం"ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ రక్తంను జూబ్లిహిల్స్ లయన్స్ క్లబ్ సేకరించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న యువతీ, యువకులు ప్రతీ ఆరు మాసాలకు ఒకసారి నిర్బయంగా రక్తదానం చేయవచ్చని తెలిపారు. మనం చేసే ఈ రక్తదానం మరొకరి ప్రాణాలను నిలబెడుతుందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరం నుంచి 70.యూనిట్ల రక్తంను సేకరించామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. బాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జూబ్లీ హిల్స్ సభ్యులు లయన్ విజయలక్ష్మీ, లయన్ అరుణ, డాక్టర్ యం.రవిచందర్, రామకృష్ణా పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త : నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా బిహెచ్ఈఎల్ జంక్షన్ దగ్గర ఫ్లై ఓవర్ నిర్మించనుంది. ఈ నేపథ్యంలో ఈ పనులకు ఆటంకం కలగకుండా ఎన్.హెచ్.ఎ.ఐ వినతి మేరకు అక్కడున్న జలమండలి పిఎస్సీ పైపులైన్‌ను వేరే చోటకి మార్చనున్నారు. బిహెచ్ఈఎల్ ఫ్లై వద్దనున్న 1500 ఎంఎం డయా పైపులైన్‌కు జంక్షన్ పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 8వ శనివారం ఉదయం 6 గంటల నుంచి అదే రోజు సాయంత్రం 6 గంటల వరకు పనులు జరగనున్నాయి. దీంతో ఈ 12 గంటల పాటు పలు నీటి సరఫరాలో అంతరాయం మరికొన్ని చోట్ల లోప్రెజర్‌తో నీటి సరఫరా జరుగుతుందని జలమండలి అధికారులు తెలిపారు. ఓ అండ్ ఎం డివిజన్ 6 పరిధిలోని ఎర్రగడ్డ, ఎస్.ఆర్.నగర్, అమీర్ పేట్, ఓ అండ్ ఎం డివిజన్ 9 పరిధిలోని కెపిహెచ్‌బి కాలనీ, కూకట్ పల్లి, మూసాపేట్, జగద్గిరిగుట్ట, ఓ అండ్ ఎం డివిజన్ 17 పరిధిలోని ఆర్‌సిపురం, అశోక్ నగర్, జ్యోతి నగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్, ఓ అండ్ ఎం డివిజన్ 22 పరిధిలో దీప్తి శ్రీ నగర్, బీరంగూడ, అమీన్ పూర్, నిజాంపేట్ ప్రాంతాలలో అంతరాయం ఏర్పడనున్న నేపథ్యంలో ఈ ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని జలమండలి అధికారులు కోరారు.

ఎమర్జెన్సీ లేకుండా సైరన్ వాడితే చర్యలు

-ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నర్సింగ్‌రావు

తార్నాక, మార్చి 5 ప్రభాతవార్త : నాన్ ఎమర్జెన్సీకి కూడా సైరన్ వాడితే శాఖ పరమైన చర్యలు ఉంటాయని నల్లకుంట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నర్సింగ్‌రావు హెచ్చరించారు. అంబులెన్స్ మిస్‌యూస్ స్పెషల్ డ్రైవ్ సందర్భంగా బుధవారం నల్లకుంట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నర్సింగ్‌రావు తార్నాకలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. తార్నాక హుడా కాంపెక్స్ పక్కనే ఉన్న రాజ్యాభిలేఖ కార్యాలయం ఎదుట నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో పలు ఆంబులెన్స్‌లను ఇన్స్‌పెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ నర్సింగ్ రావు మాట్లాడుతూ రోగులకు బదులు అంబులెన్స్‌ల్లో ఇతర పనులను వినియోగిస్తూ సైరన్‌తో ఆంబులెన్స్ వెళ్లితే డ్రైవర్లకు చర్యలు ఉంటాయని వారిపై కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. అధికంగా డ్రైవర్లు అత్యవసర కేసుల్లో సైరన్లను ఉపయోగించుకోకుండా మిస్‌యూస్ చేస్తున్న సమాచారం మేరకు ట్రాఫిక్ డిపార్ట్ మెంట్ తనిఖీ చేస్తుందన్నారు చెప్పారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరు పాటించాల్సిందేనన్నారు.

తాజ్ బంజారా చెరువు దగ్గర అక్రమ డంపింగ్ మేయర్ ఆగ్రహం

పంజగుట్ట, మార్చి 5 (ప్రభాతవార్త): బంజారాహిల్స్ రోడ్ నంబర్ 1 లో తాజ్ బంజారా చెరువు దగ్గర కొంతమంది ప్రైవేటు వ్యక్తులు లారీలు ద్వారా మట్టిని డంపింగ్ చేస్తున్నారని సమాచా రం అందుకున్న నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బంజారాహిల్స్ పోలీసులకి మరియు జోనల్ కమిషనర్ కి సమాచారం అందించారు. దీంతో అక్కడకు చేరుకున్న బంజారా హిల్స్ పోలీసులు దంపింగ్ చేస్తున్న రెండు ట్రిప్పర్లను స్వాదీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన రోడ్డు మీద జీ హెచ్ ఎమ్ సి పార్క్ గేట్ నుంచి లోపలకి వెళ్లి ప్రైవేట్ వ్యక్తులు ఎలా డంపింగ్ చేస్తున్నారు వారికి సహకారం అందిస్తున్న వారు ఎవరు అనే అంశంపై విచారణ చేపట్టాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జోనల్ కమిషనర్ ను ఆదేశించారు.

పాతబస్తీ బండ్లగూడలో రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య

చార్మినార్,మార్చి 25 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో కుటుంబ తగాదాలు కారణంగా ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్యకు గురైన సంఘటన బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మూడవ భార్య,కుమారుడుతో పాటు అతని స్నేహితుడు కలిసి అతి దారుణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారిని హత్య చేశారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... వెటర్నరీ కోర్సు చదివిన బంజారాహిల్స్ ప్రాంతానికి చెందిన మసియుద్దీన్ (57) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. మసియుద్దీన్‌కు ముగ్గురు భార్యలు కలరు. కాగా పాతబస్తీ బండ్లగూడ క్రిస్టన్ టౌన్‌లో ఉంటున్న మూడవ భార్య షాబానా వద్దకు మంగళవారం మధ్యాహ్నం మసియుద్దీన్ వచ్చాడు. ఆ సమయంలో కుటుంబ తగదాలు వల్ల భార్య షబానాతో మసియుద్దీన్‌కు గొడవ జరిగింది. మసియుద్దీన్ భార్య షబానా,కుమారుడు సమీర్ (20),సమీర్ స్నేహితుడు ఫరీద్ (20)లు కలిసి మసియుద్దీన్‌ను ఇనుప రాడ్‌తో కొట్టి,కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశారు. మసియుద్దీన్ మృత దేహానికి బుధవారం పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసులో సమీర్,ఫరీద్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. బండ్లగూడ పోలీసులు కేసును అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

వంశీ నా నటజీవితానికి పునాది వేశారు : రాజేంద్రప్రసాద్

సైఫాబాద్, మార్చి 5 ప్రభాతవార్త: డబ్బింగ్ కళాకారుడిగా జీవనం చేస్తున్న సమయంలో తనను ఉషా కిరణ్ నిర్మాత పద్మభూషణ్, డా.రామోజీరావును ఒప్పించి 'ప్రేమించు పెళ్ళాడు' సినిమాలో కథనాయకుడు పాత్ర చేయించిన ప్రముఖ దర్శికుడు వంశీ తన సినీ నట జీవితానికి పునాది వేశారని ప్రముఖ సినీ హీరో రాజేంద్రప్రసాద్ చెప్పారు. వంశీ దర్శకత్వంలో తాను నటించిన లేడీస్ టైలర్ సినిమా విజయవంతం కావడంతో ఇక సిని పరిశ్రమలో వెనక్కి చూడలేదన్నారు. వంశీకి చాయాగ్రహకుడు రఘుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రవీంద్రభారతి ప్రదాన వేదికపై వంశీ ఇంటర్‌నేషనల్, ప్రముఖ గాయిని (శారద) అమెరికా నిర్వహణలో ప్రఖ్యాత దర్శకుడు, రచయిత, సంగీత దర్శకుడు వంశీ సినీ జీవిత స్వర్ణోతవ వేడుక అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజేంద్రప్రసాద్ సంస్థ పక్షాన వంశీని ఘనంగా సత్కరించి మాట్లాడారు. వంశీ తన జీవిత అనుభవాలు ఎన్నింటినో ఆసక్తికరంగా వివరించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ వంశీ సినిమాలు సంగీత ప్రాధాన్యంగా ఉంటాయని చెప్పారు. శ్రుతి మించని హాస్యంకు వంశీ సినిమాలు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏడిదరాజా వేమూరి సత్యనారాయణ, ఎంవి హరి, నటి జయలలిత తదితరులు పాల్గొన్నారు. వంశీరామరాజు స్వాగతం పలకగా, ఆకునూరి శారద వంశీ సినిమాలను పరిచయం చేశారు. సుంకరపల్లి శైలజ సుధామయి నిర్వహణలో శారద, వేణు, రాము, ప్రవీణ్ పాడిన వంశీ సినిమాలో పాటలు అకట్టుకున్నాయి.

వంశీ స్వర్ణోత్సవ వేడుకల్లో ఆయన్ని సత్కరిస్తున్న రాజేంద్రప్రసాద్ తదితరులు

తాగునీటితో బైక్ క్లీనింగ్... వ్యక్తికి జరిమాన

-ఎవరైనా ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎండి హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త జలమండలి సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమాన విధించారు. ఈ ఘటన జూబ్లీహిల్స్ లో జరిగింది. జలమండలి ఎండి అశోక్ రెడ్డి పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ ప్రధాన రహదారిపై వెళుతుండగా రోడ్ నం. 78లో నీరు లీకేజి అయినట్టు ఎండి గమనించి.. స్థానిక జీఎంను లీకేజికి కారణాలు అరా తియ్యమని ఆదేశించారు. దీంతో ఓ అండ్ డివిజన్ జిఎం హరిశంకర్ స్థానిక మేనేజర్‌తో వెళ్లి పరిశీలించారు. అయితే దగ్గరికి వెళ్లి చూస్తే ఒక వ్యక్తి జలమండలి సరఫరా చేసే నీటితో బైక్ కడుగుతున్నాడు. ఇదే విషయం ఎండికి విన్నవించారు.. దీంతో ఎండి ఆగ్రహం వ్యక్తం చేసి తాగునీటిని ఇలా ఇతర అవసరాలకు వినియోగించవద్దని చెప్పారు. అంతే కాకుండా అతనికి నోటీసు అందించి, జరిమానా వెయ్యాలని సంబంధిత జనరల్ మేనేజర్ ను ఆదేశించారు. ఎండి ఆదేశాల మేరకు ఆ వ్యక్తికి రూ.1000 జరిమానా విధించారు. జలమండలి సరఫరా చేసే తాగునీరు ఇలా ఇతర అవసరాలకు వినియోగించద్దని ఎండి విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే.. తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జలమండలి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తుంది. నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరుతోంది. ఇప్పటికే నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగింది. రానున్న రెండు నెలలు నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై సరఫరా చేసే శుద్ధమైన నీటిని వృధా చేయకూడని విజ్ఞప్తి చేస్తోంది. జలమండలి జిహెచ్ఎంసి, ఓఆర్ఆర్ పరిధిలో 13.7 లక్షల నీటి కనెక్షన్లు ఉండగా ప్రతి రోజూ 550 ఎంజీడీల నీటిని ప్రజలకు సరఫరా చేస్తోంది. వెయ్యి లీటర్ల (ఒక కిలోలీటరు) నీటి సరఫరాకు రూ.48 వ్యయం చేస్తోంది.

కేవలం తాగునీటి కోసం ఉద్దేశించిన రక్షిత నీటిని వాహనాలను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్, ఇళ్ల పరిసరాలను కడగడానికి వృధా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటారు.

గంజాయి అమ్మకదారులు అరెస్ట్

-మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం : అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి

అత్తాపూర్ మార్చి 5,ప్రభాతవార్త : ఒరిస్సా కేంద్రంగా గంజాయిని తీసుకొచ్చి హైదరాబాదులో అమ్మకాలు చేపడుతున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు కాపు కాసీ పట్టుకున్నారు. శంషాబాద్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ కు చెందిన ప్రదీప్ కుమార్, గజన్ లాల్ లు ఇద్దర

దివంగత సాయన్న సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే తలసాని

రసూల్‌పురాలో దివంగత ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, టీ.ఎన్.శ్రీనివాస్,గజ్జెల నాగేశ్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గానికి దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన సేవలు ఎప్పటికి మరువలేనివని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సాయన్న జయంతిని పురస్కరించుకొని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం 2వ వార్డు రసూల్‌పురా సిల్వర్ కంపౌండ్‌లో నిర్వహించిన సాయన్న జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 30 సంవత్సరాల పాటు కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. కంటోన్మెంట్‌లో డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేతలు గజ్జెల నాగేశ్, నర్సింహ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు కుమార్ ముదిరాజ్, దేవరాజు, ఆకుల హరికిష్ణ, శ్రీనివాస్, ధన్‌రాజ్ బి.నారాయణ, ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలో

కంటోన్మెంట్ అభివృద్ధికి దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన సేవలు మరువలేనివని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సాయన్న జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొని నియోజకవర్గం ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి..

కమిషనర్ ఎండి సాబీర్ అలీకి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

నిజాంపేట్, మార్చి 05, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కార్మికుల సమస్యలు ఎన్నిసార్లు విన్నవించిన అపరిస్కృతంగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్‌లోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించి, మున్సిపల్ కమిషనర్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వటం జరిగింది. మున్సిపల్ కమిషనర్ ఎండి సాబీర్ అలీ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్, యూనియన్ ఉపాధ్యక్షులు పి. పెంటయ్య మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు నెల మొదటి తేదీ ఇస్తామని అనేకసార్లు వాగ్దానం చేసిన అమలు కావడం లేదన్నారు. పనిచేసిన అన్ని రోజులకు వేతనం పూర్తిగా రావట్లేదని, వేతనంలో కోతలు విధిస్తున్నారని వాటిని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. పని ప్రాధాన్యత స్వభావాన్ని బట్టి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగశేషు,సత్యనారాయణ, జైపాల్, చెన్నయ్య, మనీ, వెంకటమ్మ, బుజ్జి పాల్గొన్నారు.

ప్రజలకు మేలు జరిగే పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే తలసాని

అడ్డగుట్ట,మార్చి 5 ప్రభాతవార్త:

ప్రజలకు మేలు జరిగే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.. బుధవారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బన్సీలాల్‌పేట్ డివిజన్‌కు చెందిన 7 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తలసాని చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆకుల హరికిష్ణ, బిఆర్ఎస్ నేతలు అత్తెల్లి మల్లికార్జున్ గౌడ్, మహేందర్ యాదవ్, వెంకటేషన్ రాజు, బిజెపి నేత పి.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్ చేపట్టిన గోషామహల్ ట్రాఫిక్ పోలీసులు

ఫుట్‌పాత్ కబ్జా పై నూటిస్తున్న ట్రాఫిక్ సిఐ బాలాజీ,సిబ్బంది

గోషామహల్,మార్చి 5ప్రభాతవార్త: వాహనాదారుల రాకపోకలకు ఇబ్బందులు కలిగించే ఫుట్‌పాత్ వ్యాపారులపైగోషామహల్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.బుధవారం గోషామహల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సిఐ బాలాజీ ఆద్వర్యంలో తోఫ్‌ఖానా చౌరస్తా నుంచి బేగంబజార్ ఛత్రి చౌరస్తానుంచి భూలక్ష్మి దేవాలయం వరకుఫుట్ పాత్‌లపై డబ్బాలను పెట్టుకుని వ్యాపారులను చేపట్టే వారిన్ని తొలగించాలని ఆదేశించారు.కొన్నిచోట్ల కబ్జాలకుపాల్పడిన వారిపై కోరడా ఝుళీపించారు.షాపుల ముందు పెట్టుకుని తమ విక్రయ సామాన్లు పెట్టుకుని వ్యాపారులుచేస్తున్న యాజమానులను నచ్చచెప్పారు.తమ సామాన్లు ఫుట్‌పాత్‌లపై పెట్టుకుని వ్యాపారాలు చేస్తే శాఖ పరమైనచర్యలు తీసుకుంటామన్నారు.బేగంబజార్ ఛౌరస్తా వద్ద రోడ్డుపై వేసిన కంకరను తొలగింప చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారుల రాకపోకలకు ట్రాఫిక్ జాం కలిగించే వారిపట్ల కఠిన చర్యలు చేపడుతామన్నారు.వాహనదారులు కూడా ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లఘీస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ట్రాఫిక్ పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు.నగర ట్రాఫిక్ పోలీసు కమీషనర్ ఆదేశాల మేరకు,గోషామహల్ ట్రాఫిక్ ఎసిపి ధనలక్ష్మి పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు చెప్పారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్ఐలు చెన్నయ్య,ఎ.ఎస్ఐ వినాయకరావు,ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది ఉన్నారు.

మోకానిక్ షేడ్‌లో అగ్నిప్రమాదం

బేగంబజార్,మార్చి 5ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు గాంధీభవన్ అనుకుని పటేల్‌నగర్‌లో ఉన్న మెకానిక్‌షేడ్‌లో అగ్నిప్రమాదం బేగంబజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు స్థానికుల కథనం ప్రకారం...బాష్‌మోటార్స్ మెకానిక్ షేడ్‌లో షాట్ సర్క్యూట్స్ జరగడంతో మంటలు చెలరేగాయి.బుధవారంషేడ్‌లో డిజిల్, పెట్రోల్‌తో బాష్ పంపు రిపేరింగ్ చేయడం జరుగుతుందన్నారు. డిజిల్ పెట్రోల్ సామాగ్రి ఉండడంతో భారీగా మంటలు చెలరేగాయి.షేడ్ చుట్టుప్రక్కల జననివాసాలు ఉండటంతో భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అగ్నిమాపకదళం సంఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.ఈ కేసును బేగంబజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డంపింగ్ యార్డ్ తరలించకుంటే నిరసన దీక్షలు

డంపింగ్ యార్డ్‌ను పరిశీలిస్తున్న ప్రజలు

అల్వాల్, మార్చి 5 ప్రభాతవార్త: అనారోగ్యాలను తెచ్చి పెడుతున్న డంపింగ్ (ట్రాన్సిస్ట్) యార్డ్‌ను తక్షణం తరలించాలని లేని పక్షంలో నిరసన దీక్షలకు దిగుతామని మచ్చబొల్లారంకు చెందిన సంఘటిత కాలనీ వాసులు హెచ్చరించారు. బుధవారం డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన స్థానిక ప్రజలు అక్కడి పరిస్థితులను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను రామ్‌కీ ఎక్కడా పాటించడం లేదని గతంలోనే సంబంధిత అధికార యంత్రాంగానికి లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందించినా ఫలితం లేకుండా ఉందన్నారు. దుర్వాసన, దోమలు, పందులుతో నిత్యం సావాసం చేయాల్సి వస్తోంద ని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నా పెద్దా అనోరోగ్యాలకు గురవు తున్నారని భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని తెలిపారు. ప్రజారోగ్యం దృష్ట్యా తక్షణం డంపింగ్ యార్డ్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని వారు కోరారు. ప్రజా పోరాటానికి తాము అండగా ఉంటామని బిఆర్ఎస్ నేత డోలి రమేష్ ఇతరులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పవన్ రాజు, ప్రశాంత్ రెడ్డి, సాయిరెడ్డి, దిలీప్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమే ధ్యేయం : కార్పొరేటర్

అల్వాల్, మార్చి 5 ప్రభాతవార్త: ప్రజా సమస్యలు అన్నింటిని ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని వేణు గోపాల్ నగర్‌లో కార్పొరేటర్ పర్యటించారు. పారిశుధ్యం, ఓపెన్ జిమ్, మురుగు నీరు రోడ్లుపై నిలవడం తదితర సమస్యలను స్థానికులు తెలిపారు. సమస్యలు అన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఇందుకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి సతీష్, రమేష్ ఇంజనీరింగ్ విభాగం వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు కాలనీ వాసులు సాహు రాధాకిష్ణ, సరిత, రవి, డాక్టర్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా సమన్వయ సమావేశంలో నేతల పిలుపు

సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ముషీరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎన్.గౌతంరావు పిలుపునిచ్చారు. బుధవారం బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్, నాంపల్లి, ఖైరతాబాద్ మరియు అంబర్‌పేట్ నియోజకవర్గాల సమన్వయ సమావేశం నగర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై శృతి, ఎన్.గౌతంరావులు రాబోయే రోజుల్లో హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలో అనుసరించాల్సిన విధానాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్‌రాథోడ్, ఎస్సీ కమీషన్ మాజీ సభ్యులు కేశపాగా రాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ మరియు సంయుక్త కన్వీనర్ టి.రాజశేఖర్‌రెడ్డి, ఏడెల్లి అజయ్‌కుమార్, సి.కృష్ణగౌడ్, కార్పొరేటర్‌లు వై.అమృత, ఉమారమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జలమండలి ఎండితో కార్పొరేటర్ జితేందర్‌నాథ్ భేటీ

ఎండికి వినతి పత్రం అందిస్తున్న కార్పొరేటర్

అల్వాల్, మార్చి 5 ప్రభాతవార్త: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరారు. వెంకన్న కాలనీలో 300ఎంఎం యుజిడి,ఎస్ డబ్ల్యూజితో పాటుగా మచ్చబొల్లారం, కౌకూర్‌కు సంబంధించి పవర్‌బోర్‌లు మరమత్తులు, మంచినీటి సరఫరా లైన్లు పొడిగింపు ఇతర సమస్యలను కార్పొరేటర్ ఎండికి వివరించారు. జితేందర్‌నాథ్ వినతికి స్పందించిన ఎండి సిజిఎం నరేందర్ జిఎం సునీల్‌తో సమీక్ష చేశారు. సమస్యలను పరిష్కరించాలని ఎండి అశోక్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారని కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం. 25/SE/KPZ/GHMC/2024-25 తేది: 05.03.2025
పనిపేరు : CC రోడ్లు, RCC బాక్స్ డ్రైన్. అంచనా మొత్తం ECV (రూ.లక్షలలో): 223.50. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 06.03.2025 మ.2.00గం. మరియు 13.03.2025 మ.2.00గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: SE/KPZ, GHMC 9989930363.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, కూకట్‌పల్లి జోన్, GHMC.
DIPR.NO. 10960-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 05.03.2025

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ప్రకటన

నం. 63/EE/C14/GHMC/KZ/2024-25, తేదీ: 05.03.2025.
"GHMC, గోషామహల్ సర్కిల్-14 లోద. డీజిల్ యాంత్రీకరణతో శక్తివంతమైన వాట్ పాన్‌టెస్ కెంకెల్‌పంపే గరిష్ట జంక్షన్ నుండికరణ" కొరకు టెండర్‌లు కోరబడుతున్నవి. టెండర్ ప్రకటన/బిడ్ ఓపెన్ తేదీ: 06.03.2025. బిడ్ దాఖలు గడువుతేదీ, సమయం: 07.03.2025 మ.12.00గం. ప్రీక్వాలిఫికేషన్ మరియు టెక్నికల్ బిడ్స్ తెరవబడు: 07.03.2025 మ.12.15గం. అందువలన అర్హత కలిగిన ఏజెన్సీలు వారి బిడ్, అన్ని అవసరమైన వివరాలు అనగా టేక్స్ మరియు రేట్ యొక్క సవివర స్పెసిఫికేషన్‌తో పై కాలంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, C-14, 5వ అంతస్తు, అర్బన్ ఫార్మింగ్ కాంప్లెక్స్ యొక్క కార్యాలయంలో దాఖలు చేయవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-14, GHMC.
DIPR.NO. 10948-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 05.03.2025

PUBLIC NOTICE

GENERAL PUBLIC is hereby informed that my client **Potharaju Nagaraju,** S/o. P. Sarvaiah, R/o. Kuppireddy gudem Village, Suryapet Mandal and District, is intending to purchase the open Plot No.5, admeasuring 278 Sq.Yards, in Sy.No.181, situated at Priyadarshinl Colony in Bagh Hayathnagar Village, Hayath nagar Mandal, R.R.District, from Sri kanneganti Raghu Babu, S/o. Late K. Gopala Rao rep. by his GPA Holder Kanneganti Arun Babu, S/o.K.Raghu Babau, R/o. H.No.7-17-21/25, 5/1, Sri Nagar, Guntur Town and District, A.P. If any individual/ institution/ bank has any claim, right or objection over the said Plot is requested to contact me within **7 days** with documentary proof. If no objection is received my clients will proceed further and get the said Plot registered by the owner, and claims raised thereafter will not be entertained.

M/s. HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates,
Plot No.71,
Raghavendra Nagar,
Hayathnagar,
Hyderabad.
Phone: 9848191434 / 7416547953.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL - MALKAJGIRI DISTRICT AT :: KUSHAIGUDA
O.S. No. 140 OF 2025

BETWEEN:
1. Gauthami Padmanabhan D/o. Late. J.P. Padmanabhan Aged about 34 years, Occ: Private Employee,
2. P.Manigandan S/o. Late. J.P. Padma nabhan Aged about 29 years, Occ: Private Employee,
Both are R/o. H.No.12-13-276, Flat No. S2, Krishnagiri Enclave, Street No.2, Near Narayana Junior College, Tarnaka, Secunderabad, Hyderabad, Telangana-500017. **...Plaintiffs**
AND
1. The Tahsildar Malkajgiri Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned. **...Defendants**
Sir/Madam
Please take a notice that Plaintiffs are filed the above suit for declaring the Plaintiffs are the Legal heirs to succeed the estate of Late. J. P. Padma nabhan i.e., All that the part of Residential premises H.No.8-52/2 Part admeasuring 68.30 Sq. Yds or 57.09 Sq. Mts under Sy.No.654, 655 and 656 situated at Venkateshwara Nagar within the limits of Malkajgiri Municipality R.R.District now it is Medchal-Malkajgiri District, Telangana State. Therefore, all concerned are hereby informed through this notice that to appear before the Hon'ble II Additional Junior Civil Judge, Medchal-Malkajgiri District, At: Kushaiguda either personally or through an advocate on **20-03-2025 at 10.30 AM,** if anybody having any objections interest claims to raise before the above-mentioned court failing which the matter will be decided as per law.
(By Order of the Hon'ble Court)
M/S. B. NAVEEN KUMAR
Advocate
O/o. H.No. 37-93, Road No.1, Madhura Nagar, Neredmet, Malkajgiri, Medchal-Malkajgiri dist- 500056,
Ph.No.8978832224.

NOTICE
IN THE COURT OF THE HON'BLE VI ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT LB NAGAR
O.S. No. 100 of 2025

Between:
1) Juhe Faheem Alias Juhie Nazeerunnisa Faheem D/o. Mohd Faheem, aged about 34 Years, Occupation: Service, Presently Residing at 24118, Cedar Creek Lane, Plainfield, Illinois 60586, USA, Passport No. 680688332, Rep by her GPA Holder Hamed Ali Tanveer S/o. Mahmood Ali aged about 61 years, Occ: Business, R/o. H.No.16-11-17/10/2/A, Flat No.403, Dream House Projects Apartments, Malakpet, Hyderabad, T.G.
2) Mohammed Faheem S/o. Mohd Habeebuddin, aged about 68 years, Occupation: Service, Presently Residing at 24118, Cedar Creek Lane, Plainfield, Illinois 60586, USA, Passport No. A24541621 Rep by her GPA Holder Hamed Ali Tanveer S/o. Mahmood Ali aged about 61 years, Occ: Business, R/o. H.No.16-11-17/10/2/A, Flat No.403, Dream House Projects Apartments, Malakpet, Hyderabad, T.G. **...Plaintiffs**
AND
1) Tahsildar, Saidabad Mandal, Hyderabad, T.G.
2) Sub-Registrar Registration Office L.B Nagar, Ranga Reddy District, T.G.
3) All Concerned **...Defendants**
To
All Concerned **...Defendant No.3**
Please take notice that the above named Plaintiffs has filed the above suit for declaration of the legal heirs of the deceased the above suit is posed on **13.03.2025 at 10:30** AM in the above mentioned court, you have to appear in person or through an advocate on that day, otherwise you will be set exparte.
(By the Order of the Court)
T. ALI MIRZA
MOHD RIYAZATH ALI
Advocates
22-8-362, Darulshifa, Hyderabad, T.S.
Cell No.9849097653

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: MEDCHAL
O.S.No. 110 OF 2025

BETWEEN:
Marri Saroja and others **...Plaintiffs**
AND
The Tahsildar and 2 others **...Defendants**
TO:
All Concerned
NOTICE
The general public are hereby informed to take notice that the plaintiffs herein have filed a suit for declaration to declare the plaintiffs are the legal heirs and successors of the deceased **Late Marri Sadashivan @ Sadashiva Reddy,** S/o. Marri Bal Reddy as he was died on 04-01-2015. And in the said case the aforesaid Hon'ble Court directed to issue notice to you to appear in O.S.No. 110/2025 on the file of Hon'ble III Addl. Junior Civil Judge Cum X Addl. Judicial First Class Magistrate at Medchal, on the **17th Day of March, 2025, at 10:30 a.m** either in person or through your counsel failing which the matter will be decided in your absence and you will become expartee from the case proceedings.
Hence this Notice.
M/s. G. GOPAL
SHAIK. KALEEM PASHA
SYED ALEEM
ADVOCATES
#Flat No.G-1, Sir Sai Datta Apartment, Central Park, Kompally, Kompally Municipality, Medchal-Malkajgiri District.
Ph: 90597 51157.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY. DISTRICT; T.S. DISPUTE.NO: 538 OF 2024.
BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited., L.B.Nagar Branch, Rep by its: Senior Manager cum GPA Holder **...DISPUTANT**
AND
1. Mr. K.Karunakar Reddy, S/o.Laxma Reddy,Aged about 39 Years,R/o.H.No:3-39,Pedduru, Telkapally,Mahabubnagar District,PIN:509385,Occ:Business,Delight Bio Pharma Pvt Ltd.
2. Mr. B.Prasanth Reddy, S/o.Yadi Reddy, Aged about 31 Years,R/o. Plat.No:19, Flat No:107, Vaishnavi Infra, Gayathrinagar, Road No:3, Jillelaguda, Ranga Reddy District, Occ: Business, Venkateshwara Transportation.
3. Mr. S.Mahendar Reddy, S/o.Laxma Reddy, Aged about 30 Years, R/o. H.No: 4-41, Chinthala palli, Amanangal Mandal, Telangana State. PIN:509321, Occ: Business, M/s.SMR Engineering Works, Plot No:76,Sagar Complex, Sahebnagar, B.N. Reddy Nagar,Ranga Reddy District. T.S
4. Mr. A.Karnakar Rao, S/o.Dharma Rao, Aged about 42 Years,R/o.H.No:3-13-87/2,FCI Main Road,Suryanagar Colony,Mallapur,Kapra,Laxmiganapathy Temple, K.V.Ranga Reddy Disri ct,PIN: 500076 ,Occ: Business, M/s.Sri Maruthi Enterprises. **....Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 1,14,988-00** (One lakh fourteen thousand nine hundred and eighty eight only) and the same is posted to Date: **25-03-2025** for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator R.R.DISTRICT (WEST) IInd Floor, Sony Complex, Narayana College Building,Prashanth Nagar, I.E., Kukatpally, Hyderabad. AT: RANGA REDDY (DIST), At 12-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, on that day the case will be heard and decided exparte.
(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
M. Shiva Shekar
M. Chandra Shekar
ADVOCATES
H.NO:11-3-664/191, Parsigutta, SECUNDERABAD, PIN: 500061.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY. DISTRICT; T.S. DISPUTE.NO: 536 OF 2024.
BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited., L.B.Nagar Branch, Rep by its: Senior Manager cum GPA Holder **...DISPUTANT**
AND
1. Mr. S.Mahender Reddy, S/o.S.Laxma Reddy, Aged about 42 Years, R/o.H.No:4-141, Chintha lapally, Amangal, K.V.Rana Reddy District, PIN:509321, Occ: Business, M/s. Reddys Group No :61, Santoshimaha Colony, Hasthinapuram North,Ranga Reddy District,Telangana State.
2. Mr. T.Madhu Sudan Reddy, S/o. T. Vishnuvardhan Reddy, Aged about 36 Years, R/o. H.No:4-120, Chennayapally, Mijdi Mandal, Madharam, Mahaboob nagar, PIN:509320, Telangana State, Occ: Business, M/s.Reddy Tours and Travels, Plot No:12/A,Road No:2A, Pavanpuri Colony, Kharmanghat, Saroornagar, Ranga Reddy District, Telangana State.
3. Mr. P.Praveen Reddy, S/o.Kondal Reddy, Aged about 32 Years, R/o.H.N:8-7-109/7/C/1, Back Side,Himalaya School,Pindi Narayana Reddy Colony, Biramalguda, Saroornagar,Vishalinagar,Ranga Reddy District, PIN:500079, Telangana State, Occ: Business, M/s. PPR Engineering Works, Plot No:76, Sagar Complex, Saheb Nagar, Vanasthalipuram, Ranga Reddy District.
4. Mr. R.Madhusudhana Chary, S/o. Venunadam, Aged about 42 Years, R/o. H.No:12-171/B, Viddyanagar, Kalwakurthy, Mahaboobnagar, PIN: 509324, Occ: Secondary Grade Teacher, EMP Id No:1754821,O/o. Head Master, PS Ippapahad, MP, Urkonda, Nagar kurnool District. **...Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 1,02,300-00** (One lakh two thousand and three hundred only) and the same is posted to Date: **25-03-2025** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator R.R.DISTRICT (WEST) IInd Floor, Sony Complex, Narayana College Building,Prashanth Nagar, I.E., Kukatpally, Hyderabad. AT: RANGA REDDY (DIST),At 12-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, on that day the case will be heard and decided exparte.
(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
M. Shiva Shekar
M. Chandra Shekar
ADVOCATES
H.NO:11-3-664/191, Parsigutta, SECUNDERABAD, PIN: 500061.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY. DISTRICT; T.S. DISPUTE.NO: 475 OF 2024.
BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited., L.B.Nagar Branch, Rep by its: Senior Manager cum GPA Holder **...DISPUTANT**
AND
1. Mr. K.Ramesh, S/o. Narsimha, Aged about 37 Years, R/o.H.No:4-69, Mondigowrelly, Yacharam Mandal, K.V. Ranga Reddy District,Telangana State, PIN:501509, Occ:SGT,Treasury Id:1470306,EMP Code: 1470306, G.U.G.U.P.S. School, Sanathnagar, Hyderabad, PIN:500018.
2. Mr. R.Chennakeshavulu, S/o. Chinnachennaiah, Aged about 33 Years, R/o. H.No:4-150,Maham madabad, Gandeed,Ranga Reddy District, PIN: 509337, Telangana State,Occ: SGT, EMP Code: 1469552, O/o.Govt Primary School, (G) Hyderabad, Balanagar Mandal, Medchal District, T.S.
3. Mr. M.Shyamsunder, S/o. Muthyalu, Aged about 52 Years,R/o.H.No:1-112, Kagazghat, Raip ole, Ibrahimpatham, K.V. Ranga Reddy District, PIN:501508, Occ: Secondary Grade Teacher, Treasury ID.1426533, EMP Code: 1426533, O/o. MPPS, Naredmet, Malkajgiri, R.R.District.TS.
4. Mrs. K.Sarada, W/o. K.Ramesh,Aged about 36 Years,R/o.H.No:4-69,Mondi Gowrepally,Yac hram Mandal,Ranga Reddy Distict,PIN:501509,Occ:School Asst,EMP Code:1469526,O/o. Gazetted Headmaster,Government High School, Rajendranagar,R.R. District,Telangana.
5. Mr. Bhupathi Dasu, S/o. Narasimha, Aged about 49 Years,R/o.H.No:2-29, Nandiwana parthy, Ranga Reddy District, PIN:501509, Occ: Secondary Grade Teacher, EMP Code: 1426613, O/o.Head Master, ZPHS, Injapur, Ranga Reddy District. **....Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 21,57,521-00** (Twenty lakh fifty seven thousand five hundred and twenty one only) and the same is posted to Date: **25-03-2025** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator R.R.DISTRICT (WEST) IInd Floor, Sony Complex, Narayana College Building,Prashanth Nagar,I.E., Kukatpally, Hyderabad. AT: RANGA REDDY (DIST),At 12-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, on that day the case will be heard and decided exparte.
(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
M. Shiva Shekar
M. Chandra Shekar
ADVOCATES
H.NO:11-3-664/191, Parsigutta, SECUNDERABAD, PIN: 500061.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY. DISTRICT; T.S. DISPUTE.NO: 537 OF 2024.
BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited., L.B.Nagar Branch, Rep by its: Senior Manager cum GPA Holder **...DISPUTANT**
AND
1. Mr. D.Sudheer Kumar, W/o. Rathna Chary,Aged about 36 Years,R/o.H.No:3-9, Pedduru, Telkapally, PIN:509385, Occ: Business, General Stores.
2. Mr. B.Narendar Reddy, S/o.Beeram Yadi Reddy,Aged about 36 Years, R/o. Plat.No:19, Flat No:107, Vaishnavi Infra, Gayathri Nagar, Road No:3, Jillelaguda, Ranga Reddy District,PIN: :500097, Occ: Business, Medical Shop.
3. Mrs. Manda Prasanna, W/o. M. Narender Reddy,Aged about 30 Years, R/o. H.No:3-12,Mara pally, Mahabub nagar, Telangana State, PIN:509406, Occ:Business, Sri Prasanna Medical and General Stores, No:3-12, Marapalli, Thimmajipet, Mahaboobnagar, Telangana State.
4. Mr. B.Prasanth Reddy, S/o.Yadi Reddy, Aged about 31 Years, R/o. Plat.No:19, Flat No:107, Vaishnavi Infra, Gayathrinagar, Road No:3, Jillelaguda, Ranga Reddy District,Occ:Business **....Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 69,286-00** (Sixty nine thousand two hundred and eighty six only) and the same is posted to Date: **25-03-2025** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator R.R.DISTRICT (WEST) IInd Floor, Sony Complex, Narayana College Building, Prashanth Nagar,I.E., Kukatpally, Hyderabad. AT: RANGA REDDY (DIST), At 12-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, on that day the case will be heard and decided exparte.
(By ORDER OF TH

మెడికల్ విభాగానికి శానిటేషన్ సూపర్ వైజార్ గోవింద్ రెడ్డి బదిలీ



శానిటేషన్ సూపర్ వైజార్ గోవింద్ రెడ్డిని సన్మానిస్తున్న జవాన్లు, సిబ్బంది తదితరులు

మలక్ పేట , మార్చ్ 5, ప్రభాతవార్త: మలక్ పేట్ సర్కిల్ 6 శానిటేషన్ సూపర్ వైజార్ గోవింద్ రెడ్డి మెడికల్ విభాగానికి బదిలీ అయ్యారు . బుధవారం మలక్ పేట బి బ్లాక్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మెడికల్ విభాగానికి బదిలీ అయిన శానిటేషన్ సూపర్ వైజార్ గోవింద్ రెడ్డికి పలువురు జవాన్లు, ఎస్ ఎఫ్ ఎ లు, సిబ్బంది పుష్ప గుచ్చాలను చాలా అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోవింద్ రెడ్డి మాట్లాడుతూ మలక్ పేట్ నియోజకవర్గం లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ రుద్ర శ్రీనివాస్, జవాన్లు నర్సింగరావు, యాదయ్య, యాదగిరి , రమేష్, ఎస్ఎఫ్ఏలు నాగరాజ్, చంద్ర ప్రసాద్, రమేష్ కుమార్, మహేందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి



ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బిజెపి నాయకులు.

వనస్థలిపురం.మార్చి.5.ప్రభాతవార్త : వనస్థలిపురం డివిజన్ లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ కు వనస్థలిపురం మాజీకౌన్సిలర్ నీళ్ల అంజన్ కుమార్ గౌడ్,రైల్వే బోర్డు సభ్యుడు జక్కిడి ప్రభాకర్ రెడ్డి లు ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వనస్థలిపురం రైతుబజార్ వద్ద రోడ్డు నిర్మాణానికి,వసతులు లేక నిరుపయోగంగా ఉన్న హుడా ఆడిటోరియం ను మినీ రవీంద్రభారతి గా తీర్చిదిద్ది, ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని, ఏ.టైప్ క్వార్టర్స్ లో నిరుపయోగంగా ఉన్న సెప్టిక్ ట్యాంక్ స్థలం లో కాలనీవాసుల కు ఉపయోగపడేలా మినీ ఫంక్షన్ హాల్ ను నిర్మించాలని ఈటెలకు వివరించారు.అందుకు స్పందించిన ఈటెల సంభందించిన అధికారుల తో మాట్లాడి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేష్టసమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాటం క్రాంతి గౌడ్,బండి రమేష్,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి

మేయర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్

వనస్థలిపురం మార్చి.5.ప్రభాతవార్త : హస్తినాపురం డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడుతున్న కాలనీలో రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మిని కోరినట్లు స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. బుధవారం జిహెచ్ఎంసి కార్యాలయంలో మేయర్ విజయలక్ష్మీని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా రోడ్ల నిర్మాణానికి ఇతర పనులకు నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. హస్తినాపూర్ డివిజన్ అభివృద్ధి తన లక్ష్యమని కార్పొరేటర్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలు అన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి సమస్యను తాను తెలుసుకొని అన్నిటికి జిహెచ్ఎంసి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి సానుకూలంగా స్పందించి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని తెలిపినట్లు తెలిపారు.

సమస్యకు వెంటనే పరిష్కారం : కార్పొరేటర్ లచ్చి రెడ్డి

వనస్థలిపురం. మార్చి.5.ప్రభాతవార్త : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ లో డ్రైనేజ్ పైప్ లైన్ తరచు మురుగునీరు పొంగి రోడ్లపై చేరి ఇబ్బందికరంగా ఉందని కాలనీవాసులు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారికి సమాచారం ఇవ్వడంతో స్పందించిన కార్పొరేటర్ గారు ఈ రోజు జలమండలి డిజిఎం రాజగోపాల్ గారితో కలిసి అట్టి డ్రైనేజ్ పైప్ లైన్ ను పర్యవేక్షించి వెంటనే నూతన పైప్ లైన్ మరియు మరమ్మతులు చేయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరివెన్నెల, వర్కి ఇన్స్పెక్టర్ రవీందర్, జయసింహ మరియు నాయకులు ఠాగూర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో బిజెపి నేతల విజయోత్సవ ర్యాలీ

రామంతాపూర్, మార్చి 5 ప్రభాతవార్త : టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య విజయం సాధించిన సందర్భంగా బిజెపి డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్త ఆధ్వర్యంలో బుధవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి, సెన్సార్ బోర్డు మెంబర్ ముత్తినేని జగదీష్, బుర్ర రాజేశ్వర్, ఒబిసి జిల్లా కార్యదర్శి రేవు నరసింహా తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. బిజెపి బలపరిచిన ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థి మల్క కొమరయ్య భారీ మెజార్టీతో విజయం సాధించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రామంతాపూర్ ప్రధాన రహదారుల వెంట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు తాళ్ల బాలకృష్ణ, డివిజన్ కార్యదర్శులు సంకూరి కుమార స్వామి, ఉలుగొండ నారాయణదాసు,వేముల తిరుపతయ్య, కె. దయానందరెడ్డి, నగేష్‌గుప్త, సతీష్, పి.అంజయ్య, తుమ్మలి రవి, లింగం, దర్శనాల సుధాకర్, రామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, పూనమ్, దుర్వే, పర్వతాలు, వెంపటి శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, బాలు, అంబటి బాగ్యలక్ష్మి, తాళ్ల మంగ, సుధ పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటింకపోతే గుణపాఠం తప్పదు : బిఆర్ఎస్ నాయకులు

చంపాపేట చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

సైదాబాద్, మార్చి 5 ప్రభాతవార్త: చంపాపేట చౌరస్తా నుండి గాంధీ విగ్రహం వరకు యుజిడి పైప్ లైన్‌ను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంజూరు చేయిస్తే స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూధన్‌రెడ్డి కనీసం ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకుండా ఒంటెద్దు పోకడతో ఏకపక్షంగా శంకుస్థాపన చేయడం సిగ్గు చేటని ఎల్‌బినగర్ బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు రవి ముదిరాజ్ అన్నారు. కార్పొరేటర్ వంగ మధుసూధన్‌రెడ్డి తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు చంపాపేట చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ముదుపు రాజిరెడ్డితో కలిసి రవి ముదిరాజ్ మాట్లాడుతూ గతంలో కూడా ప్రొటోకాల్ పాటించకుండా కార్పొరేటర్ శంకుస్థాపన చేశారని, మరోసారి ఇలాగే చేస్తే తాము చూస్తూ ఊరుకోమని అన్నారు. చంపాపేటలో నిధులు మంజూరు చేయించేది ఎమ్మెల్యే అయితే కొబ్బరికాయలు కొట్టేది కార్పొరేటర్ అన్న తీరుగా ఉందని వారు విమర్శించారు. చంపాపేట డివిజన్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసినప్పుడు స్థానిక కార్పొరేటర్ గురించి వెయిట్ చేసిన సందర్భాలు గతంలో చాలా ఉన్నాయని, అయితే ప్రస్తుతం కార్పొరేటర్ మాత్రం ప్రోటోకాల్‌ను విస్మరిస్తున్నారని, ఇలా చేస్తే కార్పొరేటర్‌కు గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్, బొంబాయి, కొత్తపేట ప్రభాకర్, నందు, తిరుపతిరెడ్డి, మల్లేష్‌గౌడ్, మేక సురేందర్‌రెడ్డి, శ్రీను, శివగౌడ్, చందు యాదవ్, కొండ యాదగిరి, వంసత్‌కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి: శ్రీదేవి

వివరాలు వెల్లడిస్తున్న శ్రీదేవి

ఎల్.బి.నగర్, మార్చి 5 ప్రభాతవార్త: జాతీయ లోక్ అదాలకును జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీదేవి సూచించారు. న్యూఢిల్లీ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మార్చి 8వ తేదీ శనివారం రంగారెడ్డి జిల్లా లోని అన్ని న్యాయస్థానాలలో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గతంలో కోర్ట్ ముందుకు రాని కేసులు, కోర్ట్ లందు పెండింగ్ లో ఉన్న కేసులు కానీ పరిష్కరించుకునే, రాజీ చేసుకునే వేదిక లోక్ అదాలత్ అని అన్నారు. లోక్ అదాలత్లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం కూడా లేదన్నారు. న్యాయస్థానంలో పెండింగ్లో ఉన్న కేసు లోక్ అదాలత్ కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుందన్నారు. లోక్ అదాలత్ ల ద్వారా సమయం, డబ్బు వృధా కాకుండా ఉంటుందన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని,

చేనేత కార్మికులకు అండగా నిలుస్తాం : పాసికంటి మల్లేష్..



పాసికంటి మల్లేష్ కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వుల జారీ

కుషాయిగూడ, మార్చి 5 ప్రభాతవార్త: పని వృద్ధులకు ఆదరణ కరువై ఆత్మహత్యలకు పాల్పడుతున్న చేనేత కార్మికులకు అండగా నిలుస్తామని చేనేత కార్మిక కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి తగిన సహకారం అందిస్తామని గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ పద్మశాలి సంక్షేమ సంఘం కన్వీనర్ పాసికంటి మల్లేష్ పేర్కొన్నారు. పలు ఆలయాల నిర్మాణకర్త ,ప్రముఖ సంఘ సేవకులు, మరియు ఆపదలో ఉన్న వారికి నేను ఉన్నాను అంటూ ఆపన్న హస్తం అందించే సేవా తత్పరులు పాసికంటి మల్లేష్ పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పద్మశాలీలకు సేవలను అందిస్తూ వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మల్లేష్ పద్మశాలి సేవలను గుర్తించి పద్మశాలి సంఘం ఆయనకు గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం జిహెచ్ఎంసి కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన పద్మశాలీల ఆత్మహత్యలు ఆగలేవని, గాయత్రి ఉపాసన చేసే పద్మశాలిలల పట్ల గత ప్రబుత్వాల నిర్లక్ష్యంగా వ్యవహరించాయని,ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశాలీల సంక్షేమం కోసం ప్రబుత్వాలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా వెనుకబడిన పద్మశాలి కుటుంబాల్లో ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్య కోసం స్వతహాగా ఆర్థికంగా మద్దతు తెలిపి సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. నిరుపేదలైన పేద యువతులకు వివాహం కోసం తాము అండగా నిలుస్తామన్నారు. తనకు పదవి కట్టబెట్టిన పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలకటి రాజ్‌కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజ్, చీఫ్‌అడ్వైజర్ డాక్టర్ మారుత రమేష్, ప్రధానకార్యదర్శి అప్పం శ్రీనివాస్, కోశాధికారి బింగి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు, వృద్ధులకు కేంద్ర ప్రభుత్వం చేయూత : ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

దివ్యగులతో మాట్లాడుతున్న విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు

హుడా కాంప్లెక్, 5 మార్చ్ , ప్రభాతవార్త: నేటి సమాజంలో మానసిక వికలాంగులు, వృద్ధులు, వికలాంగులకు చేయూతనందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ పార్లమెంట్ మహేశ్వరం నియోజకవర్గం వరిధిలోని సరూర్నగర్ డివిజన్ లోని డిసబుల్ రిహబిలేషన్ సెంటర్ (సంక్షేమ కార్యాలయం)లో మానసిక వికలాంగులు,వృద్ధులు, వికలాంగులకు చేయూతనందించేందుకు చేపట్టినటువంటి ప్రత్యేక శిభిరాన్ని బిజెపి కార్పొరేటర్లు ఆకుల శ్రీవాణి, రాధా ధీరజ్ రెడ్డిలతో కలిసి ఎంపి సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ వృద్ధులు, వికలాంగులు, మానసిక వికలాంగుల యొక్క ఇబ్బందులను వారితో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ, ఎలాంటి జీవనాధారానికి నోచుకోకుండా ఆధ్వాన స్థితిలో జీవనం గడుపుతున్నటువంటి వికలాంగులను ఆదుకోవడం ఎంపీగా తన బాధ్యతన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల యొక్క భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని దాదాపుగా 80 మంది నుండి దరఖాస్తులు తీసుకొని వారికి అవసరమమైనటువంటి పరికరాలు, వాహనాలు, ఆర్థిక సహాయం, అందించడం కోసం ఆర్టిఫిషియల్ లింబ్ మ్యానిఫ్యాక్షరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా చేయూతనందిస్తామన్నారు. వికలాంగులకు సదరం సర్టిఫికేట్స్ జారీ అంశంలో ఎదురవుతున్నటువంటి ఇబ్బందులపై గతంలోనే తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మకు లేఖ రాయడం జరిగిందని ఎంపి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాల నిర్వాహణ చేపడతామని ఎంపీ తెలిపారు. మరో రెండు నెలల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి వికలాంగులందరికి న్యాయం జరిగే విధంగా చర్యలు చేవడుతానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, జీహెచ్ఎంపీ డిప్యూటీ కమీషనర్ సుజాత, నోడల్ అధికారి వి.రమేష్, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ సుష్మిత, సజిత, శ్రీవాత్సవ్, శ్రీనివాస్, బిజెపి నాయకులు ఆకుల అంజనకుమార్, డివిజన్ అధ్యక్షులు నర్సింహరెడ్డి,పున్న గోవర్ధన్, కబీర్ దాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో దోమల నివారణకు ఆయిల్‌బాల్స్ : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పెద్ద చెరువులో ఆయిల్ బాల్స్ వేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

ఉప్పల్, మార్చి 5 ప్రభాతవార్త : చెరువులో గుర్రపు డెక్క, చెత్తా చెదారం కారణంగా దోమల పెరిగి ఇబ్బందులు వస్తున్నాయని, దోమల నివారణకు ప్రభుత్వం ఆయిల్ బాల్స్ వేసి తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుదవారం ఉప్పల్ పెద్ద చెరువులో అయిల్ బాల్స్ వేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డ్రోన్ సహకారంతో చెరువులో దోమల నివారణకు మందులు స్పే చేయించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చెరువులో గుర్రపు డెక్క కారణంగా దోమలు పెరిగి ప్రజలు అవస్థలు పడుతున్నారని, కాలనీలలో ఎంటమాలజీ సహకారంతో మందులు పిచికారి చేయిస్తున్నామని తెలిపారు. రసాయనాలు పిచికారి చేయడం లార్వా పెరుగుదల ఆగిపోతుందని, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌లోని అన్ని ప్రాంతాలో దోమల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇళ్ల ముందు మురుగునీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువుల వెంట గుర్రపు డెక్క పూర్తి స్థాయిలో తొలగించి దోమలు రాకుండా చూస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి చెరువులో ఇదే విధంగా పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ రజనీ, ఎఇ నరేష్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్‌రెడ్డి, వి.బి.నరసింహా, కె.జగన్, చేర్యాల శ్రీనివాస్, ఎం.డి.మహుముద్, మాస శేఖర్, మహేందర్, సకినాల ప్రసాద్,శ్రీనివాస్, బాలు,షపీ, బాలేందర్, శ్యామ్, సైనాజ్, సత్యవతి, శారధ పాల్గొన్నారు.

ప్రజోపయోగార్థం వదిలిన స్థలాలను కాపాడుతాం -కెఎల్ఆర్

సరూర్‌నగర్, మార్చి 5 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కిందకు వచ్చే అల్మాస్‌గూడ శ్రీశ్రీ హోమ్స్ కాలనీలో బిల్డర్ల చెర నుండి లేఔట్‌లో ప్రజోపయోగార్థం వదిలిన స్థలాలను కాపాడే బాధ్యత తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. శ్రీశ్రీ హోమ్స్ బిల్డర్ అక్రమాలు చేస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి పలువురు కాలనీవాసులతో కలిసి బుధవారం కెఎల్ఆర్‌ను కలిసి ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి లేఔట్ ప్రకారం ఉన్న పబ్లిక్ పార్కు, స్విమ్మింగ్ పూల్, సంపు హౌస్, స్కూల స్థలం అంతా కలిపి దాదాపు 5400 గజాల స్థలాన్ని అప్పట్లో బిల్డర్ వదిలారని ఆయనకు వివరించారు. అయితే అందులో దాదాపు 1200 గజాల స్థలాన్ని బిల్డర్ ఆక్రమించడానికి యత్నిస్తున్నట్లు కెఎల్ఆర్ దృష్టికి తెచ్చారు. ఈ మేరకు స్పందించిన ఆయన కమీషనర్‌తో మాట్లాడి సంబంధిత స్థలాలను కార్పొరేషన్ స్వాధీనం చేసుకునేలా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామిడి వేణుగోపాల్‌రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సర్వేశ్వర్‌రావు, యాదయ్య, సుఖేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అర్జున్, శేఖర్‌రెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్

సైదాబాద్, మార్చి 5 ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమర యోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలను అరికట్టడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ చేతుల మీదుగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య హైద్రాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోని ఉంటుందని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దశరథ్‌నాయక్, దేసు నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌హిల్స్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ఉప్పల్ హిల్స్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 5 ప్రభాతవార్త : వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, సమస్య పరిష్కారానికి కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ సమస్య లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నవీన్‌యాదవ్, గోవిందర్‌కుమార్, అబ్బయ్య, తుమ్మల దేవిరెడ్డి,జి.సత్తయ్య, టి.శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, విజయ్‌సింగ్, రామస్వామి, యాదగిరి, ఎం.మురళి, మల్లేష్, కె.మధు, బీరయ్య, ఎం.రాములు, మహేష్, లావణ్య, సరిత, సుమ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ అధికారులు

ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఆర్‌జెడి విజయలక్ష్మి, మండల విద్యాధికారి రామరావు తదితరులు

ఉప్పల్, మార్చి 5 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని ప్రభుత్వ పాఠశాలను బుధవారం రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఇ. విజయలక్ష్మి, ఉప్పల్ మండల విద్యాధికారి ఆర్.రామరావు పలువురు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆర్‌జెడి విజయలక్ష్మి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు అన్ని రకాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించారని, చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం వల్ల విద్యార్థులలో ఐక్యత పెరుగుతుందన్నారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం పనితీరు పరిశీలించి అక్కడే భోజనం చేశారు. పాఠశాల సౌకర్యాలపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా బిజెపి అధ్యక్ష ఎంపికలో పరిశీలన జరుగుతున్నాయి : ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

బిజెపి జెండా ఏర్పాటుకు దిమ్మె నిర్మాణం కోసం స్వయంగా తవ్వకాలు జరిపి పనులు ప్రారంభిస్తున్న చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

సరూర్‌నగర్, మార్చి 5 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్ష ఎంపికలో అన్ని సమీకరణాల పరిశీలన జరుగుతుందనీ అధ్యక్షునిగా ఎవరు ఎంపిక అయినా క్రమశిక్షణ కలిగిన పార్టీలో ఉన్న వారందరూ స్వాగతిస్తారని చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మహేశ్వరం అసెంబ్లీ సెగ్మెంట్ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ చిట్టంబావి చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బిజెపి అధునాత జెండా పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విశ్వేశ్వర్‌రెడ్డి మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి బాధ్యుడు అందెల శ్రీరాములు యాదవ్‌తో పాటు పార్టీ శ్రేణులతో కలిసి జెండా దిమ్మె నిర్మాణపు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో మహేశ్వరం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి నడికుడ యాదగిరి, రాష్ట్ర నాయకులు సామ సంజీవరెడ్డి, ఏనుగు ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గౌరమాదేవి శ్రీనివాస్, దడిగ శంకర్, గడ్డం